కథ:

# విద్యాబోధ | సి. వి. కృష్ణారావు

ఆపల్లెలో బడిపెట్టి అప్పటికే నాలుగు నెలలుగావచ్చింది. "చదువువచ్చిన వాళ్లంతా యిస్త్రీలాగు చొక్కాలు తొడుక్కొని కళ్లద్దాలు పెట్టుకోని హాయిగావుంటారు. సుఖపడుతారు. గౌరవనీయులవిపించుకుంటారు. కుర్చీలమీద కూర్చుంటారు. పెద్దవాళ్లౌతారు. నేనెందుకు కాకూడదని" రాముడు చేరాడు బళ్లో.

ఆ రెండునెలల్లోగానే అక్షరాలు గుణింతాలు వచ్చేసినవి. లెక్కల్లో బడ్డాడు, తెలివిగలవాడౌతాడని అందరనుకుంటున్నారు. బళ్లో పంతులుగూడా తనకు తొందరగా చదువు వస్తుందన్నాడు.

ఒకసారి క్లాసులో పంతులు "నీదగ్గర వందరూపాయిలుంటే ఇరవై షాహుకారి కిచ్చావు: ముప్పయి కంసాలాయన కిచ్చావు. ఇంకా నీదగ్గర యెన్ని మిగుల్తయి!" అందరూచేశారు. రాముడు చెయ్యలేదు. చూరువైపుచూస్తూ కూర్చున్నాడు.

"ఏం రాముడూ చెయ్యలేదేం?"

"................" జవాబు చెప్పలేదు రాముడు.

"నిన్నే"

"చెప్తానండి"

"వీడికప్పుడే కళ్లు నెత్తికెక్కినయి" అన్నాడు పంతులు.

మర్నాడు పంతులు యింకో లెక్కయిచ్చాడు. "నీయింటికి కూరగాయలమ్మి వచ్చింది. అణా దోసకాయలు. అణాన్నర వంకాయలు. అర్థణా పచ్చిమిరపకాయలు కొన్నావు. మొత్త మెంతయింది?"

అందరు పిల్లలు చేశారు. రాముడు చెయ్యలేదు.

"వీడికి చదివేస్తే వున్నమతిపోయింది" అన్నాడు పంతులు.

మూడోనాడు పంతులు "ప్రతివాడూ దేవుడికి దణ్ణం పెట్టాలె. వరాలిస్తాడ"ని చెప్పాడు. రోజూ పిల్లలందరూ రాగానే ప్రార్థనచేయటం మొదలుపెట్టారు. రాముడు పెదిమ కదల్చలేదు. "ఏంరా అప్పుడే యింతగర్వం కండ్లకెక్కిందా" అని మొట్టాడు రాముణ్ణి పంతులు. రాముడు గుడ్లనిండా నీళ్లు కుక్కుకున్నాడు.

పంతులుకు తోచలా. తక్కిన పిల్లల్ని అడిగాడు. "ఏం రాముడు సాంతం మారి పోయినాడే. కారణం ఏంటి. వాళ్లనాయనతో చెప్తే బాగా చదివిస్తాడో ఏమో. ఎవరన్నా చెప్పండిరా."

"వాళ్ళనాయన లేడండి." అన్నారు పిల్లలు.

"ఏం రాముడూ మీనాయన లేడా?" అని దగ్గరకువచ్చి బుజంమీద చెయ్యేసి అడిగాడు పంతులు.

"పంతులుగారూ. నాకు గర్వమూరాలేదు. లెక్కలు రాకనూపోలేదు. నాకు వరాలిచ్చే దేముడూ లేకపోయె. కూరగాయలు కొనేయిల్లూ లేకపోయె. ఇవ్వటానికి డబ్బూ లేకపోయె. అందుకని మీప్రశ్నలో అపలువిషయం తెలియలేదండి." అని కళ్ల తుడుచుకుంటూ చెప్పాడు.

"ఓరి పిచ్చివాడా. ఈలోకంలో చదువంతా అంతే. మనకు లేకపోయినా వున్న వాళ్లకన్నా చేసి పెట్టటం నేర్చుకోవాలె. లేకపోతే నీకు వుద్యోగం ఎట్లావస్తుంది?" అని పంతులు ముక్కుమీదికి జారిన కండ్లజోడు పైకినెట్టుకోని బోర్డువైపు తిరిగాడు.

"అంటరానితనమనేది వర్ణాశ్రమాలవల్లనే వచ్చింది.
ఈ వర్ణాశ్రమధర్మం వున్నంతకాలమూ అంటరానివారూవుంటారు.
వర్ణాశ్రమవ్యవస్థను సమూలంగా నాశనంచేసినప్పుడుకాని—
అంటరానితనం సమసిపోదు."

అంబేద్కర్.

606